# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 321 పేజీలు - 6 శుక్రవారం 11 అక్టోబర్ 2024


## తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 10:** తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగు తున్నాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబురాలు చేసుకుంటున్నారు. మహిళలంతా తీరొక్క పువ్వులతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ సంబురాలతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలు వెలుగులీనుతు న్నాయి. వందలాది మంది మహి ళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడుతున్నారు. కరీంనగర్, నల్గొండ, అదిలాబాద్ తదితర జిల్లాల్లో బతుకమ్మ సంబరాలు కోలాహ లంగా సాగుతున్నాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ సంబురాలు నేటితో ముగియనున్నాయి.



# అశ్రునయనాల మధ్య
# రతన్ టాటా అంత్యక్రియలు

- మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహణ
- అమిత్ షా, సిఎం షిండే, పారిశ్రామిక దిగ్గజాల నివాళి





**తొలి అక్షరం/ముంబై, అక్టోబర్10:** పారిశ్రామిక దిగ్గజం,టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు పలువురు ప్రముఖులు రతన్ టాటా పార్థివదేహం వద్ద నివాళి అర్పించారు. ప్రజల సందర్శన కోసం టాటా పార్థివదేహాన్ని ఆయన నివాసం నుంచి ఎన్‌సీపీఏ గ్రౌండ్‌కు తరలించారు. అనంతరం గురువారం సాయంత్రం అక్కడ నుంచి వర్లీ వరకు కొనసాగిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. వర్లీ శ్మశానవాటికలో రతన్ టాటా పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తిచేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. అయితే, పార్సీ మతస్థుడైనప్పటికీ ఎలక్ట్రిక్ విధానంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి. కేంద్రహోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు పీయూష్ గోయల్,

వివరాలు 2లో



# ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టాలి

## మంత్రులతో సమీక్షలో సీఎం సూచన

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 10:** ఆదాయ సమీకరణపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇవాళ తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి వివిధ శాఖల ఉన్నతాధికారులతో భేటీ అ య్యారు. రాష్ట్రంలో ఆదాయ సమీకరణాలకు ఉన్న అవకాశాలను సీఎం ఆరా తీశారు. కేసీఆర్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో రూ. 7 లక్షల కోట్ల అప్పులు మోపిందని, అప్పటి అప్పులకు వడ్డీలుక ట్టేందుకే రాష్ట్ర ఖజానాలో మెజార్టీ వాటా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్య ంలో ఓ వైపు ఆదాయ మార్గాలు తగ్గుతుంటే అప్పుల భారం పెరుగుతుంటడంతో ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకు ఈ సమీక్షలో సీఎం చర్చించారు. ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలకు ఎక్కడా ఆర్థిక పరమైన ఇబ్బం దులు తలెత్తకుండా చూడాలని సూచిం చినట్టు సమాచారం. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల విషయంలో సీఎం ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

# తెలుగు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా విడుదల

- ఎపికి రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్10:** కేంద్ర పనుల్లో రాష్ట్రాలకు చెల్లించాల్సిన వాటాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు కలిపి దాదాపు రూ.11 వేల కోట్లు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు విడుదలయ్యాయి. అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.1,78,173 కోట్లు రిలీజ్ చేశారు. అక్టోబరు, 2024లో చెల్లించాల్సిన సాధారణ వాయిదాకు అదనంగా ఒక ముందస్తు వాయిదా వేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ముందస్తు వాటాగా రూ. 89,086.50 కోట్లతో కలిపి మొత్తం రూ. 1,78,173 కోట్లు రిలీజ్ చేసింది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్రం తెలిపింది. రాష్ట్రాలు అభివృద్ధి, సంక్షేమ వ్యయాలకు ఆర్థిక సాయం అందించడానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపింది.




## తెలంగాణ, ఏపీ కేడర్ విభజనపై
# కేంద్రం కీలక నిర్ణయం

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 10:** తెలంగాణలో విధులు నిర్వహిస్తోన్న ఏపీ క్యాడర్ ఐఏఎస్, ఐపీఎస్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు గురువారం రెండు తెలుగు రాష్ట్రాల సీఎస్లకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలోనే కొనసాగించాలన్న 11 మంది ఐఏఎస్ల విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. ఏపీలో రిపోర్ట్ చేసే ఐఏఎస్ల జాబితాలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, ట్రాన్స్కో, జెన్కో ఎండీ రొనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ప్రశాంతిలతో పాటు ఐపీఎస్లు అయిన అంజనీకుమార్, అభిలాషలు ఉన్నారు.

# రేవంత్ ప్రభుత్వం కూడా నిర్బంధాలతోనే నడుస్తోంది: మంద కృష్ణ మాదిగ



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 10:** బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదు ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నిర్బంధాలతోనే నడుస్తోందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. హైదరాబాద్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలను నమ్మించేందుకు ముఖ్యమంత్రి ఎన్నో ప్రకటనలు చేస్తున్నారని, కానీ వాటిని నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండానే 11 వేలకు పైగా ఉపాధ్యాయ నియామకాలు భర్తీ చేశారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణను వర్తింపజేస్తామని చెప్పిన సీఎం అమలు చేయకుండానే పోస్టులను భర్తీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుండా పోయిందన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలకు వర్గీకరణను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.

## దసరాకు ఈ ప్రతిజ్ఞ చేద్దాం: మంత్రి పొన్నం



2లో

## కేసీఆర్‌ను విమర్శించడమే మీ పనా రేవంత్ గారూ: ఎమ్మెల్యే సబిత

# ఆప్,బిజెపిల మధ్య మాటల యుద్ధం

- బంగళాల కోసం రాజకీయాలు చేయమన్న అతిశి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 10:** దేశ రాజధాని నగరం దిల్లీలో ఆప్, భాజపా మధ్య మరోసారి మాటల యుద్ధం కొనసాగుతోంది. ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లో దిల్లీ సీఎం అధికారిక నివాసం నుంచి ఆతిశీని బలవంతంగా ఖాళీ చేయించారంటూ ఆప్ చేస్తోన్న ఆరోపణలతో అక్కడి రాజకీయం మరోసారి వేడెక్కింది. తాజాగా సీఎం ఆతిశీ మీడియాతో మాట్లాడుతూ.. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌ను ఓడించలేమన్న నిరాశతోనే భాజపా ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఎన్నికల్లో భాజపాకు రెండంకెల సీట్లు కూడా రావన్నారు. ఆప్‌ను చీల్చేందుకు గతంలో చేపట్టిన 'ఆపరేషన్ కమలం' విఫలమైందన్న ఆతిశీ.. ఆప్ నేతలను జైళ్లకు పంపినా భాజపాకు ఫలితం దక్కలేదన్నారు. తమ పార్టీ బంగ్లాలు, కార్ల కోసం రాజకీయాలు చేయదని చెప్పారు. అవసరమైతే.. ఆప్ మంత్రులు, ఎమ్మెల్యేలు వీధుల్లోంచి పనిచేసేందుకు సైతం సిద్ధంగానే ఉన్నారన్నారు. ఆతిశీ తన వస్తువులతో నిండిన డబ్బాలు ఉన్నచోట ఫైల్స్‌పై సంతకాలు చేస్తున్న ఫొటోలను ఆప్ సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడంపై భాజపా తప్పుపట్టింది. ఆప్ డ్రామాలు ఆడుతోందని.. ప్రజల్లో సానుభూతి కార్డు ప్లే చేస్తోందని మండిపడుతోంది. ఆప్ నేతలు చెబుతున్నట్లుగా ఎ÷-లాగ్‌స్టాఫ్ రోడ్డులోని బంగ్లా దిల్లీ సీఎం అధికారిక నివాసం కాదని భాజపా దిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ అన్నారు. ఆతిశీకి మథుర రోడ్డులో ఇప్పటికే బంగ్లా ఉందని.. ఆప్ నేతలు చెబుతున్నవి కేవలం ఆరోపణలేనన్నారు. సీఎం దిల్లీ సచివాలయంలో తన పూర్తిస్థాయి కార్యాలయం నుంచే పని చేయాల్సి ఉన్నా.. ఇలా ఖాళీ పె÷-టటెలు ఉన్నచోట్గ ÷ళ్లైపై సంతకాలు చేస్తున్నట్లుగా ఉన్న ఫొటోలను షేర్ చేయడం ద్వారా ఆప్ నేతలు సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని భాజపా నేతలు పేర్కొన్నారు.

## కొండా సురేఖ పై
# కేటీఆర్ పరువు నష్టం దావా



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 10:** తెలంగాణ మంత్రి కొండా సురేఖ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. నాంపల్లి కోర్టులో కేటీఆర్ తరపు లాయర్ ఉమా మహేశ్వరరావు దావా దాఖలు చేశారు.కొండా సురేఖ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ లో పేర్కొన్నారు కేటీఆర్. బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, దాసోజు శ్రవణ్, తుల ఉమను సాక్ష్యులుగా పేర్కొన్నారు. ఇప్పటికే కొండా సురేఖ పై టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున పరువు నష్టం దావా వేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో నాగార్జున స్టేట్ మెంట్ రికార్డు చేసింది కోర్టు.మరోవైపు సాక్షి సుప్రియ కూడా స్టేట్ మెంట్ ఇచ్చింది. ఇవాళ మధ్యాహ్నం మరో సాక్షి వెంకటేశ్వర్లు స్టేట్ మెంట్ ను తీసుకొని తదుపరి చర్యలు తీసుకోనుంది. ఓ వైపు కేటీఆర్.. మరోవైపు నాగార్జున కొండా సురేఖ పై పరువు నష్టం దావా వేయడంతో ఆమె మంత్రి పదవీ నుంచి తొలగించే అవకాశాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా కేటీఆర్ పై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

# అశ్రునయనాల మధ్య రతన్ టాటా అంత్యక్రియలు

(మొదటి పేజీ తరువాయి)

సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటి సిఎం ఫడ్నవీస్, శక్తికాంద్ దాస్, అంబానీ దంపతులు, ఇతర ప్రముఖులు నివాళి అర్పించారు. హిందూ, ముస్లింల మాదిరి కాకుండా పార్సీల అంత్యక్రియలు భిన్నంగా ఉంటాయి. మానవ శరీరాన్ని ప్రకృతి బహుమతిగా భావిస్తారు. అందుకే శరీరాన్ని తిరిగి ఇచ్చే సంప్రదాయాన్ని పాటిస్తారు. దహనం, ఖననం చేయడం వల్ల ప్రకృతి వనరులైన నీరు, గాలి, అగ్ని కలుషితం అవుతాయని జొరాస్ట్రియన్ల విశ్వాసం. అందుకే ప్రత్యేక విధానంలో అంత్యక్రియలు చేస్తారు. అంత్యక్రియలకు ముందు పార్సీ సంప్రదాయం ప్రకారం ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం పార్థివదేహాన్ని అంత్యక్రి యల కోసం నిర్దేశించిన ప్రత్యేక ప్రదేశానికి తీసుకెళ్తారు. దాన్ని టవర్ ఆఫ్ సైలెన్స్ లేదా దఖ్మా అని పిలుస్తారు. రాబందులు వచ్చి తినేందుకు వీలుగా ఆ ప్రదేశంలో పార్థివదేహాన్ని ఉంచుతారు. ఈ మొత్తం పద్ధతిని దోఖ్‌మేనాశీనిగా పేర్కొంటారు. మన దేహం ప్రకృతి నుంచి వచ్చింది అలాగే తిరిగి ఐక్యమవ్వాలని వీరి ఆశయం. పార్సీల సంప్రదాయం ఇలా ఉన్నప్పటికీ..మారుతున్న పర్యావరణ పరిస్థితులు, రాబందుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యల కారణంగా దఖ్మా పద్ధతిలో అంత్యక్రియలు కష్టంగా మారింది. దీంతో సోలార్ లేదా విద్యుత్ విధానంలో దహన వాటికల్లోనే పార్సీలు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. నీరు, అగ్ని, నేల కాలుష్యం కాకుండా జొరాస్ట్రియన్ నియమాలకు అనుగుణంగానే అంతిమ సంస్కారాలు కొనసాగిస్తు న్నారు. రతన్ టాటా మరణించిన తర్వాత ఆయన అంత్యక్రియలు ఏ పద్ధతిలో జరుపుతారన్న దానిపై విస్తృత చర్చ జరిగింది. ఆయన పార్థివ దేహం వద్ద పార్సీ, ముస్లిం, క్రిస్టియన్ , సిఖ్ అలాగే హిందూ మతాలకు చెందిన వారు ప్రార్థనలు చేస్తూ కనిపించారు. రతన్ టాటాకు నివాళులు అర్పించే ందుకు పెద్ద ఎత్తున ప్రజలు, వీఐపీలు ముంబైకి తరలి వచ్చారు రతన్ టాటా ఒక్క వ్యాపారవేత్తంగానే కాకుండా సేవతత్పరతతో చాలా దేశ ప్రజల మన్ననలు పొందారు. అందుకే ఆయన లేరనే వార్త తెలిసిన తర్వాత అందరూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన బీసీ సంఘం నేతలు..



తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 10: తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు. సంఘం నాయకులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి ప్రభుత్వ నిర్ణయంపై వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీహరి , రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీ వులుతో పాటు పలువురు బీసీ సంక్షేమ సంఘం నేతలు పాల్గొన్నారు.

## రాడార్ ప్రాజెక్టు పనుల శంకుస్థాపనకు ముఖ్యమంత్రికి ఆహ్వానం....



తొలి అక్షరం/జూబ్లీహిల్స్,అక్టోబర్ 10: దేశ రక్షణలో కీలక భూమిక పోషించే భారత నావికాదళం (ఇండియన్ నేవీ ) వికారాబాద్ జిల్లా దామగుండంలో నిర్మించ తలపెట్టిన రాడార్ ప్రాజెక్ట్ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆహ్వానం అందించారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, దామగుండం రాడార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ బీర్ సింగ్, నేవీ ఉన్నతాధికారులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 15న పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండలం దామగుండంలో నేవీ రాడార్ ప్రాజెక్టు పనుల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో బాంబు బెదిరింపు

తొలి అక్షరం/జూబ్లీహిల్స్,అక్టోబర్10: శంషాబాద్ విమానాశ్రయంలో బాంబు కలకలం చోటు చేసుకుంది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది.కోయంబత్తూరు , చెన్నై వయా హైద్రాబాద్ వెళ్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ రావడం జరిగింది. తరుణంలోనే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాన్ని అత్యవసరంగా నిలిపివేశారు. ఆరు గంటలు చెక్ చేసిన తర్వాత ఏమీ లేదని ఊపిరి పీల్చుకున్నారు అధికారులు. ఆ ఇండిగో విమానంలో 181 మంది ప్రయాణికులు ఉన్నారు. ఇక ఈ సంఘటనపై అధికారులు విచారణ చేస్తున్నారు.

## లావోస్ చేరుకున్న ప్రధాని మోడీ


తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్10: రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ లావోస్ చేరుకున్నారు. లావోస్ ప్రధాని సోనెక్స్ సిఫాండోన్ ఆహ్వానం మేరకు మేరకు లావోస్ చేరుకున్న ప్రధాని రెండు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. ఆసియాన్- ఇండియా సమ్మిట్, తూర్పు ఆసియా సదస్సుల్లో ప్రపంచ నేతలతో చర్చల కోసం ఎదురుచూస్తున్నానని ప్రధాని గురువారం ఎక్స్‌లో పేర్కొన్నారు. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో పురోగతిని సమీక్షించడానికి, సహకారం భవిష్యత్తు దిశను రూపొందించడానికి ఆసియన్ నేతలతో చర్చిస్తానని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

## ఒకే ఇంట్లో నలుగురు ఎంబీబీఎస్‌లు

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 10: ఎంబీబీఎస్ చదవాలని ప్రతి ఒక్కరికీ కోరిక ఉంటుంది. కానీ అందరికీ ఆ అవకాశం దక్కడం కష్టం. కానీ సిద్ధిపేటలో ఓ కుటుంబానికి చెందిన నలుగురు అక్కాచెల్లెళ్లు ఎంబీబీఎస్ సీట్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు.కొంక రామచంద్రం, శారద దంపతులకు నలుగురు కుమార్తెలు. పెద్ద కుమార్తె మమత 2018లో, రెండో కుమార్తె మాధవి 2020లో, ఈ ఏడాది మరో ఇద్దరు కూతుళ్లు ఎంబీబీఎస్లో అడ్మిషన్ పొందారు. వీరిని హరీశ్ రావు అభినందించారు.



## మంత్రి కొండ సురేఖకు నాంపల్లి కోర్టు లీగల్ నోటీసులు



తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 10: మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసినా నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు హీరో అక్కినేని నాగార్జున దాఖలు చేసిన క్రిమినల్ పరువునష్టం పిటీషన్ పై గురువారం రోజున విచారణ జరిపింది.తమ కుటుంబంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున పరువు నష్టం కేసు వేశాడు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది. ఈనెల 8వ తేదీన పిటిషన్ దారుడు నాగార్జున సాక్షిగా ఉన్న సుప్రియల స్టేట్మెంట్ రికార్డు చేసింది కోర్టు.కాగా ఈ నెల 23వ తేదీన మంత్రి కొండా సురేఖకు సంబంధించిన, న్యాయవాదులు నోటీసులకు సంబంధించి రిప్లై ఇవ్వవలసి ఉంటుంది. రిప్లైకు సంబంధించి కోర్టు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందితే ఆ తర్వాత విచారణ చేపడుతుంది లేదంటే మంత్రి కొండా సురేఖ కోర్టుకు వచ్చి తన స్టేట్ మెంట్ ఇవ్వవలసి ఉంటుంది. ఈ కేసుకు సంబంధించిన అంశంలో మూడో సాక్షిగా వెంకటేశ్వర్లను ఉంచుకోవడం జరిగింది. గురువారం రోజున,జరిగిన విచారణలో కేవలం సుప్రియ సాక్షి వరకూ చాలంటూ మిగతా వాదనలు కోర్టు పూర్తి స్థాయిలో వినింది. అనంతరం మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది.


## హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి



తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 10: సుప్రీంకోర్టు సౌత్ ఇండియా రీజినల్ బెంచ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు సుధా నాగేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇదే డిమాండ్‌తో దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నా పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. బుధవారం నల్లకుంటలోని కార్యాలయంలో సుప్రీంకోర్టు న్యాయవాది వినాయక్‌రావు, హైకోర్టు న్యాయవాది భూపాల్‌రాజ్‌లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 10న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు నల్లకుంటలోని దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సమావేశానికి సుప్రీంకోర్టు న్యాయ వాదులు, మేధావులు, పలువురు ప్రముఖులు హాజరవుతారని ఆయన తెలిపారు.

## రేవంత్ పాలనలో రైతులకు నిద్ర లేదు

### - ఇచ్చిన హామీల కోసం రోడ్డెక్కుతున్నారు: మాజీ మంత్రి కేటీఆర్



తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 10: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్నదాతలను కష్టాలను వెంటాడుతూనే ఉన్నాయి. రేవంత్ పరిపాలనలో రైతు కంటి నిండా నిద్రపోయే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత విద్యుత్ కోసం పోరాటం, రైతుబంధు కోసం పోరాటం, రుణమాఫీ కోసం పోరాటం.. ఇలా అనేక రకాలుగా అన్నదాతలు రోడ్డెక్కుతూనే ఉన్నారు. చివరకు వరద పాలైన పంటలకు నష్ట పరిహారం చెల్లించడంలో కూడా రైతులను రేవంత్ ప్రభుత్వం నిలువునా మోసం చేసింది. వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని.. వంచనతో మళ్లీ రేవంత్ సర్కార్ ముంచిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే.. వేల ఎకరాలకే అరకొర సాయం చేసి చేతులు దులుపుకోవడం అన్యాయం అని మండిపడ్డారు. 4.15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పిన మాటలు.. వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదిక వాస్తవం కాదా..? అని కేటీఆర్ నిలదీశారు. పంట నష్టం అంచనాలను తలకిందులుగా ఎందుకు మార్చేసారు..? ఏకంగా 3 లక్షల 35 వేల ఎకరాలు ఎట్లా ఎగిరిపోయాయి..? 79,574 ఎకరాలకే కంటి తుడుపుగా పరిహారం ఇచ్చి మమ అనిపించడం దారుణం..! అపార నష్టంతో అల్లాడుతున్న రైతుల ఆదుకునే విషయంలోనూ ఉదారంగా వ్యవహరించలేరా..? మానవత్వం ప్రదర్శించలేరా..? 5.20 లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి రాష్ట్రం రిపోర్ట్ ఇచ్చింది నిజం కాదా..? ఇప్పుడు ఇంత భారీ కోతలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. పెట్టిన పెట్టుబడి కొట్టుకుపోయి.. రాళ్లు ఇసుక మేటలు వేసిన పొలాలను బాగుచేసుకోవడానికి మీరిచ్చే 10 వేలు ఏ మూలకూ సరిపోవు.. మరి అందులోనూ కుదింపులు చేయడం ఏమాత్రం సమంజసం కాదు..! అన్నదాత ఆపదలో వున్నప్పుడు ఆదుకోవడం.. ప్రభుత్వాల బాధ్యత..! ఆ బాధ్యత నుంచి తప్పించుకోకుండా నష్టం వాటిల్లిన ప్రతి ఎకరానికి పరిహారం అందించండి..! రుణమాఫీలో దగా జరిగింది.. రైతు భరోసా జాడా పత్తా లేదు.. వరదలు ముంచెత్తి నష్టాల్లో.. కష్టాల్లో కూరుకుపోయిన రైతులకు అండగా నిలవట్లేదు..! అన్నదాతపై ఎందుకీ వివక్ష..? అని రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు.

## కేసీఆర్‌ను విమర్శించడమే మీ పనా రేవంత్ గారూ: ఎమ్మెల్యే సబిత



తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 10: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ను ఎక్కడ పడితే అక్కడ విమర్శించడమే మీ పనా?అని ప్రశ్నించారు. గత పది నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క సభలో అయినా కేసీఆర్ను విమర్శించకుండా మాట్లాడారా? అని నిలదీశారు. నిన్న ఉద్యోగ నియామక పత్రాలు అందించిన సమయంలో రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరు సరికాదన్నారు.ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. విద్యార్థుల ముందు, గురువుల ముందు కేసీఆర్ను విమర్శించడమే మీ విధానమా ముఖ్యమంత్రి గారూ? అని ఎద్దేవా చేశారు. మాట్లాడేటప్పుడు అది ప్రభుత్వ కార్యక్రమమా?లేక పార్టీ కార్యక్రమమా? అనే విషయం మరిచిపోతున్నట్లుగా ఉన్నారని చురక అంటించారు. మీరు ఇచ్చామని చెబుతున్న టీచర్ పోస్టులు కేసీఆర్ మంజూరు చేసినవి కావా? హయ్యర్ ఎడ్యుకేషన్లో 3,202 పోస్టులు, యూనివర్సిటీలో 1,081 పోస్టులు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసినవి కావా? అని ప్రశ్నించారు.

## నేషనల్ కాన్ఫరెన్స్ ఎల్పీ నేతగా ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవం



తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 10: నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ శాసనసభా పక్ష నేతగా మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నలుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కూడా నేషనల్ కాన్ఫరెన్స్ కి మద్దతు ప్రకటించారు. శుక్రవారం రోజు కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాలతో భేటీ అనంతరం ప్రభుత్వ ఏర్పాటు ప్రతిపాదనతో లెఫ్టినెంట్ గవర్నర్ ని ఒమర్ అబ్దుల్లా కలిసే అవకాశం ఉంది. తనను శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నందుకు నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఎమ్మెల్యేలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. 'నలుగురు స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతు తో మా పార్టీ ఎమ్మెల్యేల బలం 42కు పెరిగింది. మాకు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ లేఖను జారీ చేసిన వెంటనే రాజభవన్ కి వెళ్లి లెఫ్టినెంట్ గవర్నర్ ని కలుస్తాను. ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి కోరుతాను' అని వెల్లడించారు ఒమర్ అబ్దుల్లా. . ఇటీవలే జరిగిన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 90 సీట్లకుగానూ కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి 49 సీట్లను సాధించింది. బీజేపీ 29 సీట్లకే పరిమితమైంది.

## దసరాకు ఈ ప్రతిజ్ఞ చేద్దాం: మంత్రి పొన్నం ప్రభాకర్



తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 10: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన వీడియో సందేశం విడుదల చేశారు. ఇందులో వాహనదారులకు పలు సూచనలు చేశారు.సగటున దేశవ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని చెప్పారు. తెలంగాణలో సగటున రోజుకు 20 మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని తెలిపారు. "దసరా చెడుపై మంచి విజయం సాధించిన దానికి గుర్తు. కుటుంబ సభ్యులందరం కలిసి ఈ పండగకు ఆయుధపూజ చేసే సమయంలో ఒక ప్రతిజ్ఞ చేద్దాం. ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం, హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకుందామని ప్రమాణం చేద్దాం. మద్యం తాగి వాహనం నడపరాదు.. ఇది ప్రమాదానికి సూచిక" అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## వ్యక్తిగత ప్రయోజనాల వల్లే హర్యానా ఓటమిపై సమీక్షలో రాహుల్ గాంధీ



తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 10: హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కాంగ్రెస్ పార్టీలో సమీక్షల పర్వం కొనసాగుతోంది. కాంగ్రెస్ అధిష్టానం గురువారం రాష్ట్ర నేతలతో తొలి కీలక సమావేశం నిర్వహించింది.పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నివాసంలో జరిగిన ఈ సమావేశానికి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా హాజరయ్యారు. జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్, హర్యానా రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్ భాన్, భూపేంద్ర సింగ్ హుడా, దీపక్ బబారియా, అశోక్ గెహ్లాట్, అజయ్ మాకెన్, ప్రతాప్ సింగ్ బజ్వాలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ%్%% ఎన్నికల్లో వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువగా చూసుకున్నారని అన్నట్లు సమాచారం. మొత్తం ఎన్నికల్లో పార్టీ ప్రయోజనాలే ప్రధానమని రాహుల్ అన్నారు.ఎన్నికల ఫలితాలపై విచారణ జరిపేందుకు ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని ఏర్పాటు చేయనున్నామని, దానిని త్వరలో ప్రకటిస్తామని రాహుల్ అన్నట్లు తెలిసింది. సమావేశం ముగిసిన తర్వాత అజయ్ మాకెన్ మాట్లాడుతూ ఫలితాలు షాకింగ్ గా, ఊహించని విధంగా వున్నాయని అన్నారు. కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ హర్యానాలో ఓటమికి గల కారణాలపై నేటి సమావేశంలో చర్చించాం. మా విశ్లేషణ కొనసాగిస్తాం. తదుపరి చర్యలు ఏమిటన్నది తర్వాత చెబుతుం అని వేణుగోపాల్ అన్నారు.

## (డిజెఎఫ్) డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాలుగవ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం




**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 9:** చెన్నారావుపేట మండలంలోని నూతనంగా ఏర్పాటు చేసిన (డి.జే.ఎఫ్)డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ నాల్గవ వార్షికోత్సవ వేడుకలను స్టూడియో4 ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి చిర్రా చంద్రశేఖర్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ సభ్యులు తొలి అక్షరం శ్రీనివాస్ తెలంగాణ సమాజం యాకూబ్ నంబూరి టైమ్స్ సుమన్ నాయక్ పబ్లిక్ న్యూస్ అనిల్ కుమార్ కార్యక్రమం లు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలుతెలియజేసుకున్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- తెలంగాణ సంస్కృతికి నిదర్శనమైన బతుకమ్మ పండుగ వేడుకలు జల్లేపల్లి గ్రామం లో టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 10:** తెలంగాణ సంస్కృతికి నిదర్శనమైన బతుకమ్మ పండుగ వేడుకలు తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలులో ఘనంగా జరిగాయి ఘనంగా జరగనున్న సద్దుల బతుకమ్మ వేడుకలలో – ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ అంటూ బతుకమ్మ ఆడుతూ మహిళలు – ఎన్నో ప్రత్యేకతలు, సంప్రదాయాల నడుమ బతుకమ్మ సంబురాలు ఇంద్ర ధనస్సులోని వర్ణాలు కలిగిన రకరకాల పూలతో అలంకరించి న బతుకమ్మ ఇవాళ జగమేలుతోంది. తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది . తెలంగాణ సంప్రదాయన్ని విదేశాల్లోనూ పాటిస్తున్నారు. అక్కడ స్థిరపడ్డ మనోళ్లంతా బతుకమ్మ పండగ అంగరంగా వైభవంగా జరుపుకుంటున్నారు. ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ, ఏమేమి కాయప్పునే గౌరమ్మ అంటూ ఒకసారి, చిత్తూ చిత్తుల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మ, ఒక్కోసి పువ్వేసి సందమామ అని, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో మమ్మేలు కోవమ్మ ఉయ్యాలో అంటూ ఇలా బతుకమ్మ పాటలతో పిండిప్రోలు గ్రామం మారు మోగింది డీజే చెప్పులతో సంప్రదాయం నృత్యాలతో కోలాట ఆటపాటలతో బతుకమ్మను ఊరేగింపుగా తీసుకువెళ్లి బతుకమ్మ ఘాటు వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేశా రు. మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఘనంగా జరిగిన వేడుకల్లో గ్రామంలోని ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జల్లేపల్లి మాజీ సర్పంచ్ భాష బోయిన శైలజ వీరన్న దివ్వెల శ్రీనివాస్ కోట్ల జగదీష్ మట్ట హనుమంతరావు లపంగి రాములు దడిదల శ్రీను అల్లి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న బతుకమ్మ ఉత్సవాలు

**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 10:** తెలంగాణా వ్యాప్తంగా నేటితో ముగియనున్నబతుకమ్మఉత్సవాలు ఆశ్వయుజ మాసంలో నిండుఅమావాస్య నుండి ఎనిమిది రోజులు రకరకాల పేర్లతో బతుకమ్మని చేసి ఉయ్యాల పాట లతో పాడుకోవటం జరుగుతుంది. అలా ఎనిమిదవ రోజైన దుర్గాష్టమి నాడుచేసే బతుకమ్మను 'సద్దుల బతుకమ్మ'గా తెలంగాణ అంతటా ప్రతి ఇంటా జరుపుకొంటారు.దీన్ని 'పెద్ద బతుకమ్మ' అని కూడా పిలుస్తారు. ఈ ప్రత్యేకమైన రోజున ఆడబిడ్డలందరు పుట్టింటికి జేరుకొని తల్లి బతుకమ్మ,పిల్ల బతుకమ్మ..అను ఇలా రెండు బతుకమ్మలనుపేర్చి.. హొరెత్తే ఉయ్యాల పాటలతో మహిళలంతా ఎంతో వైభవంగా బతుకమ్మ ఆట ఆడుకుంటారు. అయితే సద్దుల బతుక్మమ్మ రోజున పెరుగన్నం, చిత్రాన్నం, పులిహోర, కొబ్బరిపొడి, నువ్వులపొడి..ఇలా ఐదు రకాల సద్దులను గౌరమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. ఆట పూర్తయిన తర్వాత ఆడ బిడ్డలందరూ బతుకమ్మను నిమజ్జనం చేస్తారు నిమజ్జనం తరువాత పసుపు కుంకుమలతో చేసిన గౌరమ్మలని మంగళ సూత్రానికి బొట్టు గా పెట్టుకుంటారు.



## ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన ఉమ్మడి వరంగల్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగమ్ముల ప్రవీణ్ రావు దంపతులు



**తొలి అక్షరం/పెద్దవంగర, అక్టోబర్ 10:** తొర్రూర్ లోని కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో జరిగిన ప్రమాదంలో కాలికి తీవ్రగాయం కావడంతో హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రి లో చికిత్స తీసుకొని డీఛార్జ్ అయిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝన్సీ రాజేందర్ రెడ్డి గారిని బుధవారం రోజున మర్యాద పూర్వంగా కలిసి పరామర్శించిన అనంతరం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ని కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు వారి సతీమణి అరుంధతి ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ వారి ఆరోగ్యం తొందరగా కుదుట పడాలని భగవంతుని వేడుకుంటున్నాను అని తిరిగి వారు తొందరలోనే ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని కార్యకర్తలు ఎవరు మనో ధైర్యం కోల్పోకూడదు అన్నారు.

## చిన్నకోర్పోల్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తంగేడు, గోరింటా,బంతి, చామంతి,తామర తీరకప్పులతో ఇంటింట బతుకమ్మ పెరిచి ఎంగిలిపులతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు సద్దుల బతుకమ్మతో పండుగను మండల వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికైన బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా బతుకమ్మ వేడుకలను ఆడబిడ్డలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పేర్చి రంగురంగుల పూలతో బతుకమ్మ సంబరాలను నెక్కొండ మండల వ్యాప్తంగా పెద్ద కొర్పుల్ చిన్న కొర్పోల్, నాగారం మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న కొర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి,ఆత్మకూరి శ్రీనివాస్,ఎల్ఐసి, చింతల వేణుగోపాల్ గౌడ్, లింగాల మల్లేష్, ఆత్మకూరు ఎర్ర సారయ్య, బత్తిని ఎల్లయ్య, పులి రాజు, బొడ్డుపల్లి యాకయ్య, జంపాల వెంకన్న, కొయ్యడ రాజు, మాజీ సర్పంచ్ బానోత్ లక్ష్మి, గజ్జల పెద్ద సంపత్,చింతల నవీన్, పాత తండా బాబు, బానోత్ జగదీష్ ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...

**- ఆడపడుచుల రాకతో కళకళలాడుతున్న గ్రామాలు**



**తొలి అక్షరం/ఆత్మకూరు,అక్టోబర్ 10:** తెలంగాణ సంస్కృతి విభిన్నమైనది భాషయాస ఆచార్య వ్యవహారాలు ఇతరులకు పూర్తిగా భిన్నం చెట్టు పుట్టారాయి పూలను దైవాలుగా భావించి కొలిచే సంస్కృతి ఇక్కడే కనిపిస్తుంది ప్రపంచంలో మరి ఎక్కడ కనిపించదు అలాగే తమతో పాటు ఇతరులు చల్లగా ఉండాలని భావించే మంచి మనస్తత్వం తెలంగాణ ప్రజలు జీవన విధానంలో ప్రత్యేకత బతుకు బతికించు అనేదే ఇక్కడ జీవన వేదం ఈ క్రమంలో సృష్టికి భూమ్మీద మట్టి నుంచి వచ్చిన ఎన్నెన్నో పూలు అలా ఎన్ని పూలు పూసిన అన్ని పరమాత్ముడి కోసమే అన్నట్లు ఆడపడుచులు బతుకమ్మలను తెచ్చుకొని ఆ జగన్నాథ కోసం పరమేష్ ప్రీతి కోసం బయలుదేరడమే బతుకమ్మ పండుగ విశిష్టత బతుకమ్మ పండుగ విశిష్టత ప్రత్యేకతపై తొలి అక్షరం కథనం.... **ఎంగిలిపూల బతుకమ్మ...** అశ్వయుజ శుద్ధపాడ్యమికి ముందు వచ్చే అమావాస్యను పెత్ర అమావాస్య అంటారు పెత్రమాస నాడు ప్రారంభమయ్యే రోజు నా సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది మొదటి రోజున ఎంగిలిపూల బతుకమ్మగా తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మల జరుపుకుంటారు పేర్చుకోవడనికి ముందు రోజే గ్రామాల వెలుపల చేన్లు చెలకలలో పెరిగిన తంగేడు గునుగు సీతాజడ తదితరులు పూలను సేకరించి ఇంటికి తెచ్చుకుంటారు తెచ్చుకున్నటారు వారి ఇంట్లోనూ ఈ పూలు ఒక రోజు నిద్ర చేస్తాయి ఆ విధంగా నిద్ర చేసిన పూలతో బతుకమ్మ పేర్చడం వల్ల ఎంగిలిపూల బతుకమ్మని పిలుస్తారు **బతుకమ్మ పేర్చడంలో శ్రీ చక్రం..** శక్తి ఆరాధనలో త్రిపుర సుందరిని ప్రతిరూపం బతుకమ్మను శ్రీ చక్రంలోని కుండలిని యోగ విశేషశక్తిగా భావిస్తారు శ్రీ చక్రంలోని మీరు ప్రస్తారంలో క్రింద చతురసం అష్టభుజి త్రిభుజాల వలయం ఉంటాయి ఇలాగే బతుకమ్మ ఉంటుంది బతుకమ్మ పేర్చటంలో కూడా మూలధార చక్రంలోని శక్తిని కమలంలోని సదాశివుడితో సమాగమెంప చేయడం కనిపిస్తుంది యోగ విశిష్టమైన శక్తిని గౌరమ్మగా నిలిపి పూజిస్తారు మొదటి వరుసలో ఉండే తంగేడు పూలు పరమేశ్వరుడికి ప్రీతికకాగా పై భాగంలో గుమ్మడి పూలు గౌరీదేవికి ప్రీతిక అవుతుంది ఆ తర్వాత మధ్యలో ఉన్న ఒక్కొక్క జాతి పూలు కుండలిని యోగంలోని మూలధర స్వాదిష్టానాలు అయన రుద్రఖండం విష్ణు ఖండం బ్రహ్మకండలోని పార్వతి లక్ష్మి సరస్వతి దేవతలు ప్రతీకలు **పితృ అమావాస్య...** పెత్రమాసనే పితృ అమావాస్య అని మహాలయ అమావాస్య అని పిలుస్తారు పైలోకాలలో ఉన్న పితృదేవతలు భూలోకంలో తమ వారి కోసం వస్తారని భావిస్తారు వారి కోసం వారి సంతృప్తి కోసం భోజనాలు నిర్వహించి కులమత బేధం లేకుండా కలసి భుజించాలని అంటారు అలా చేయడం అందరికీ వీలు కాదు ఈ నేపథ్యంలో పితృదేవతల పేరు మీద బియ్యం ఇచ్చే సంప్రదాయం ప్రారంభమైంది **ఇల్లు కళకళలాడుతాయి...** తెలంగాణ సంస్కృతికి ప్రీతికరమైన బతుకమ్మ పండుగలను ప్రజలంతా ఉత్సాహంగా జరుపుకుంటారు మేము కూడా మా అమ్మమ్మ గారి ఇంటికి వచ్చి సంతోషంగా బతుకమ్మ ఆడుకోవడం చాలా సంతోషకరంగా ఉంది.



## పోయిరా బతుకమ్మ పోయిరావమ్మ ..!!

**- గునుగు పూల సోయగం.. బతుకమ్మ వైభవం....**

**- మండల వ్యాప్తంగా అంబరాన్ని అంటిన ఆడబిడ్డల సంబరాలు**







**తొలిఅక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 10:** గుమ్మడి, తంగేడు, గునుగు, గోరింటా, బంతి, చామంతి, తామర ,ఇలా తీరొక్క పూలతో ఇంటింటా బతుకమ్మను పేర్చి ఎంగిలి పూలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు సద్దుల బతుకమ్మ పండుగను మండల వ్యాప్తంగా మహిళా మనులందరూ ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఊరు వాడంతా పూల పండుగ పరిమళాలు వెదజల్లుతు న్నాయి. ప్రతి ఊరి చెరువు పూల తోట అవుతున్నది. మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైనా బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆడబిడ్డలు భక్తి శ్రద్ధలతో గౌరమ్మలను పేర్చారు .రంగురంగుల బతుకమ్మలు చూపరులను ఆకట్టుకున్నాయి. బతుకమ్మ ..బతుకమ్మ.. ఉయ్యాలో..బంగారు.. బతుకమ్మ ..ఉయ్యాలో.. అనే పాటలతో వీనులకు విందుగా ఆడి పాడారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా మండల వ్యాప్తంగా బతుకమ్మ విగ్రహాల వద్ద అందరూ చిందేశారు. దీంతో ఊరూరా పూలవనాన్ని తలపించాయి. మండలంలోని నెల్లికుదురు ,బ్రాహ్మణకొత్తపల్లి,రావిరాల, మునిగలవీడు,శ్రీ రామగిరి గ్రామంలో చెరువుల వద్ద బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగా కుండా స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు పర్యవేక్షణ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## లింగగిరిలో సాధారణంగా ప్రశాంతంగా ముగిసిన సద్దుల బతుకమ్మ



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 10:** చెన్నారావుపేట మండల కేంద్రంలో ని లింగగిరి గ్రామంలో బతుకమ్మ పండగ సాధారణంగా మరియూ ప్రశాంతంగా సాగింది ఒకవైపు వర్షం నడిచే బాటంతా బురదగా మారిన ఆడపడుచు లందరూ ఇబ్బంది పడుతూనే బతుకమ్మ చెరువు వరకు చేరుకొని బతుకమ్మ ఆటలు మరియు పాటలు పాడి బతుకమ్మ ని నీటిలో నిమజ్జనం చేయడం జరిగింది. అయితే ఈసారి పండుగ మాత్రం అంత రసవత్తరంగా లేదని గ్రామస్తులు చర్చించుకున్నారు ఎందుకంటే గ్రామ పంచాయతీలో అర కొర నిధుల అదేవిధంగా గ్రామ పెద్ద సర్పంచ్ లేని కారణంగానే సాధారణ ఏర్పాట్లతో గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ప్రత్యేక అధికారులు వారి పరిది మేరలో బతుకమ్మ పండుగ ముగించారు అని చెప్పవచ్చు. అయితే రాజకీయ నాయకుల సందడులు అంతగా ఏమాత్రం ఈసారి కనిపించలేదని చెప్పవచ్చు ఏదేమైనా సర్పంచ్ లేని లోటు ప్రత్యేకంగా కనిపించిందని ప్రజలు చర్చించుకుంటూ పండగ ప్రశాంత వాతావరణంలో ముగిసిందని చర్చించుకున్నారు.

## పిండిప్రోలు గ్రామంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- తెలంగాణ సంస్కృతికి నిదర్శనమైన బతుకమ్మ పండుగ వేడుకలు పిండిప్రోలు గ్రామం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు - ఉత్సాహంగా ఆడిపాడిన ఆడబిడ్డలు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 10:** తెలంగాణ సంస్కృతికి నిదర్శనమైన బతుకమ్మ పండుగ వేడుకలు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలులో ఘనంగా జరిగాయి ఘనంగా జరగనున్న సద్దుల బతుకమ్మ వేడుకలలో – ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ అంటూ బతుకమ్మ ఆడుతూ మహిళలు – ఎన్నో ప్రత్యేకతలు, సంప్రదాయాల నడుమ బతుకమ్మ సంబురాలు ఇంద్ర ధనస్సులోని వర్ణాలు కలిగిన రకరకాల పూలతో అలంకరించి న బతుకమ్మ ఇవాళ జగమేలుతోంది. తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది . తెలంగాణ సంప్రదాయన్ని విదేశాల్లోనూ పాటిస్తున్నారు. అక్కడ స్థిరపడ్డ మనోళ్లంతా బతుకమ్మ పండగ అంగరంగా వైభవంగా జరుపుకుంటున్నారు. ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ, ఏమేమి కాయప్పునే గౌరమ్మ అంటూ ఒకసారి, చిత్తూ చిత్తుల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మ, ఒక్కోసి పువ్వేసి సందమామ అని, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో మమ్మేలు కోవమ్మ ఉయ్యాలో అంటూ ఇలా బతుకమ్మ పాటలతో పిండిప్రోలు గ్రామం మారు మోగింది డీజే చెప్పులతో సంప్రదాయం నృత్యాలతో కోలాట ఆటపాటలతో బతుకమ్మను ఊరేగింపుగా తీసుకువెళ్లి బతుకమ్మ ఘాటు వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేశా రు. మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఘనంగా జరిగిన వేడుకల్లో గ్రామంలోని ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు మాజీ ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు తాత రవీందర్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పరికిపల్లి శేఖర్ పసలాది ముత్తయ్య టిఆర్ఎస్ మండల యూత్ నాయకులు చామకూరి శరత్ చామకూరి వెంకట్ సోషల్ మీడియా కన్వీనర్ దూదిమెట్ల శ్రీనివాస్ చామకూరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



## మద్దులపల్లి మార్కెట్ నూతన పాలక వర్గ సమావేశంలో మంత్రి పొంగులేటి

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబరు10:** మద్దులపల్లి మార్కెట్ కమిటీ ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా..రాబోయే మూడు నెలల్లోనే మార్కెట్ పనులు పూర్తి చేసి ప్రారంభిస్తాంఅభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా చేస్తున్నాం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లలో ప్రభుత్వం రాగానే నాలుగు గ్యారెంటీలు అమలు చేశాంరైతులకు18 వేల కోట్ల రుణమాఫీ చేశాంఇంకా 13 వేల కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉంది.రెండు లక్షల పైన ఉన్న వారు బ్యాంకుకు చెల్లిస్తే మిగతా రుణమాఫీ అవుతుంది10 సంవత్సరాలు పాలించిన వారు రైతులకు రుణమాఫీ చేసింది కేవలం 11 వేల కోట్లు మాత్రమే.రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రుణమాఫీ చేశాంరాష్ట్రం మొత్తం లో ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తామని చెప్పాముర్రాష్ట్రంలో మొదటి విడతలో 31 ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళకు శంకుస్థాపన చేయబోతున్నాంరాబోయే కొద్ది రోజుల్లో నియోజకవర్గానికి 3500 ఇళ్ళు ఇవ్వబో తున్నమ్ఆనాడు పది సంవత్సరాల్లో ఒక లక్షా నలబై ఐదు వేల ఇళ్లు ఇచ్చి 95 వేల ఇళ్లు మాత్రమే కట్టారు. గత ప్రభుత్వంకి సంపాదన ఉన్న ప్రేమ ప్రజల మీద లేదువారి ఇళ్ళు కాపాడు కోసం బావ బావమరిది ఇద్దరూ పేద ప్రజలను రెచ్చ గొడుతు న్నారు.పదవులు లేనప్పుడు పేద వాళ్ళ మీద ప్రేమ గుర్తు వచ్చింది ప్రతిపక్ష పార్టీకిరాబోయే కొద్ది రోజుల్లో ROR చట్టం తీసుకురా బోతున్నాందాని వల్ల దరణితో పడ్డ ఇబ్బందులు తొల గిపోతాయిఇందిరమ్మ ప్రభుత్వం అంటే ఇది పేదవారి ప్రభుత్వం

## క్రికెట్ టోర్నమెంట్‌కి భారీ విరాళం ఇచ్చిన గుడిపూడి నవీన్ రావు

**- క్రీడాకారులకి 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత**



**తొలి అక్షరం/మరిపెడ,అక్టోబర్ 10:** మహబూబాద్ జిల్లా కొరివి మండల కేంద్రంలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడాలు నిర్వహణ సహాయార్థం కోసం మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సందర్శించగా ఆయన వెంటనే ఈ విషయంపై స్పందించి తనవంతుగా క్రికెట్ టోర్నమెంట్ కి 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు అలాగే మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ కూడా 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు మాజీ ఎంపీపీ మాజీ మార్కెట్ చైర్మన్ బజ్జూరి ఉమా పిచ్చిరెడ్డి కూడా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కొరివి మండల యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీరోలు పూసల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు






**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 10:** తెలంగాణ సంస్కృతికి నిదర్శనమైన బతుకమ్మ పండుగ వేడుకలు తిరుమ లాయపాలెం మండల పరిధిలోని బీరోలు గ్రామంలో పూసల సంఘం ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలులో ఘనంగా జరిగాయి ఘనంగా జరగనున్న సద్దుల బతుకమ్మ వేడుకలలో - ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ అంటూ బతుకమ్మ ఆడుతూ మహిళలు - ఎన్నో ప్రత్యేకతలు, సంప్రదాయాల నడుమ బతుకమ్మ సంబురాలు ఇంద్ర ధనస్సులోని వర్ణాలు కలిగిన రకరకాల పూలతో అలంకరించి న బతుకమ్మ ఇవాళ జగమేలుతోంది. తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది. తెలంగాణ సంప్రదాయన్ని విదేశాల్లోనూ పాటిస్తున్నారు. అక్కడ స్థిరపడ్డ మనోళ్లంతా బతుకమ్మ పండగ అంగరంగా వైభవంగా జరుపుకుంటున్నారు. ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ, ఏమేమి కాయప్పునే గౌరమ్మ అంటూ ఒకసారి, చిత్తూ చిత్తుల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మ, ఒక్కేసి పువ్వేసి సందమామ అని, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో మమ్మేలు కోవమ్మ ఉయ్యాలో అంటూ ఇలా బతుకమ్మ పాటలతో బీరోలు గ్రామం మారు మోగింది డీజే చెప్పులతో సంప్రదాయం నృత్యాలతో కోలాట ఆటపాటలతో బతుకమ్మను ఊరేగిం పుగా తీసుకువెళ్లి బతుకమ్మ ఘాటు వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఘనంగా జరిగినవేడుకల్లోగ్రామంలోని ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# గునుగు లేదు.. తంగేడు లేదు..!

- కనుమరుగవుతున్న గునుగు తంగేడు పువ్వులు
- మార్కెట్లో దొరికిన ఆకాశాన్నంటుతున్న ధరలు
- ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొస్తున్న జిల్లా మండల వాసులు
- కిటకిటలాడిన మార్కెట్లు
- మార్కెట్లతో పాటు రోడ్ల వెంటనే కొనసాగిన వ్యాపారం
- బంతి కిలోకు రూ.150, చామంతి కిలో రూ.400 పైనే
- డిమాండ్‌కు సరిపడా లేని పూల దిగుబడి
- సద్దుల బతుకమ్మ నాడు ఆడపడుచుల కష్టాలు
- ఇయ్యాల సద్దుల బతుకమ్మ



**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 10:** తెలంగాణ బతుకమ్మ పండుగ వచ్చిందంటే మహిళ సంబరం అంతా ఇంత కాదు. ఈసారి ఎలాగైనా అందరినీ మెప్పించేలా బతుకమ్మను తయారు చేయాలని ముందు నుంచే ప్లాన్ వేసుకుంటారు. ఈసారి వారి ప్లాన్ కు తగ్గ బతుకమ్మను తయారు చేద్దామంటే మార్కెట్లో పూల ధరలు అమాంతం పెంచేశారు. గల్లే గల్లీలో గ్రూపులుగా విడిపోయి బతుకమ్మలను ఆడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉండడంతో పాటు అదేవిధంగా పోటాపోటీగా బతుకమ్మలను అలంకరిస్తుండడంతో పూలకు డిమాండ్ పెరిగింది. అయితే ఈసారి తంగేడు, గునుగు పూలతో పాటు ఇతర పూల కొరత కూడా ఏర్పడడంతో పక్కా రాష్ట్రాలనుంచి తెచ్చి వ్యాపారులు విక్రయిస్తున్నారు. ధరలు కూడా భారీగా పలుకుతుండడంతో ఇంత ఎక్కువగా ధరలు పెట్టి బతుకమ్మలకు పూలను కొనలేక సామాన్య, మధ్యతరగతి కుటుంబాల మహిళలు నిరాశకు గురవుతున్నారు. ఆదివారం కావడంతో సద్దుల బతుకమ్మ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తుండడం కూడా ధరల పెరుగుదలకు కారణమని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా పూలకు మంచి ధరలు పలకడంతో స్థానిక రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.**గునుగు పువ్వు కొరత..** బతుకమ్మ పండుగ వచ్చిందంటే అందరి చూపు మళ్లేది ఒక పువ్వు మీదికే.. తెల్లగా పిండి ఆరబోసినట్లు బిళ్ళన్నీ పరుచుకొని తెలంగాణలో ఎక్కడ చూసినా పుష్కలంగా కనిపించే ఆ పువ్వు ‘ గునుగు పువ్వు ‘. తెలతెలవారుతుండగా మంచు బిందువులను మోస్తూ భానుడి లేలేత కిరణాలకు సింగిడి రంగులను ప్రతిబింబించే గునుగు పువ్వు అంటే తెలంగాణలో తెలియని వారు ఉండరు. దసరా నవరాత్రులలో తొమ్మిది రోజులపాటు తెలంగాణలో ఏ వీధిలో చూసిన గునుగు పూల దిబ్బలే దర్శనమిస్తాయి. ముఖ్యంగా ఒకప్పుడు గ్రామాల్లో గునుగు పువ్వుకే రకరకాల రంగులు అద్ది బతుకమ్మలు పేర్చేవారు. నాడు ఊరు దాటగానే వయ్యారం గా ఊగుతూ పలకరించిన గునుగు పూలు.. నేడు కిలోమీటర్ల దూరం తిరిగి వెతికిన కనిపించడం లేదు. గునుగు పువ్వు కనిపించడమే గగనమైంది. బతుకమ్మలు పేరుచేందుకు గునుగు పూల కోసం ఊర్లకు ఊర్లు దాటి పోవాల్సి వస్తున్నది. మెదక్ జిల్లా వాసులైతే రాష్ట్రమే దాటిపోయి గునుగు పువ్వుల మోపులు తెచ్చుకుంటున్నారు. **తంగేడు పూల కొరత...** ఒకప్పుడు ఏ చేనులో చూసిన తంగేడు చెట్లు పూలతోటల కనిపించేవి. పట్టణాలు వేగంగా విస్తరిస్తుండడంతో చేళ్లను చదును చేసి వెంచర్లుగా మార్చి విక్రయిస్తున్నారు. దీంతో తంగేడు పువ్వు కొరత ఏర్పడిందని పలువురు అంటున్నారు. ఒకప్పుడు విరివిగా దొరికిన ఈ పూలు ఇప్పుడు మార్కెట్లో కూడా కానరావడంతో లేదు. ఒకవేళ దొరికిన తంగేడు పూల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో మహిళలు ధరలు చూసి షాక్ కి గురవుతున్నారు. గతంలో రూ.500 తీసుకెళ్తే బతుకమ్మకు సరిపడా పూలు వచ్చేవి ఇప్పుడు రూ.2000 తీసుకొచ్చిన కనీసం బతుకమ్మకు సరిపడా పూలు కూడా రావడం లేదని వారు వాపోతున్నారు. ఈ ధరలకు తంగేడు,గునుగు పూల కొరతే కారణమని మహిళలు అంటున్నారు. తంగేడు పువ్వు లేని బతుకమ్మను ఊహించలేము అని తప్పని పరిస్థితుల్లో ఎంత దరైనా పెట్టి కొనుక్కొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళలు అంటున్నారు. **ఏ మార్కెట్లో చూసిన మస్తు రేట్లు...** సద్దుల బతుకమ్మ, దసరా పండుగ నేపథ్యంలో మార్కెట్ కిటకిటలాడింది. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకున్న వ్యాపాలు పూల ధరలు అమాంతం పెంచేశారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో ప్రతి ఒక్కరు పూలు కొనుగోలు చేస్తారనే ఉద్దేశంతో వ్యాపారులు వాటి ధరలను సాధారణ రోజుల కన్నా 200% శాతం నుంచి 400% వరకు ధరలు పెంచి అమ్మకాలు సాగించారు. సాధన రోజుల్లో బంతిపూల ధర కిలోకు రూ 30 నుంచి రూ.50లు పలికింది. కానీ శనివారం మార్కెట్లో బంతిపూల ధర కిలో రూ.100 నుంచి రూ.120 వరకు పలికింది. ఇక చామంతి, గులాబీ ధరలైతే సామాన్యులు కొనలేని స్థితికి చేరుకుంది. కిలో చామంతి, గులాబీ పూల ధరలు కిలోకు రూ.400 లకు పైగానే ఉండడం గమనార్హం. ధరలపై నియంత్రణ లేకపోవడంతో డిమాండ్ ను బట్టి ధరలు పెరగడం సర్వసాధారణంగా మారింది. దీనితో వినియోగదారులు పండుగ సమయాల్లో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.

## మహిళా విజేతలకు బహుమానాలు అందించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి...

**- వివిధ గ్రామాల్లో బతుకమ్మ సంబరాల్లో మహిళలు ...**






**తొలి అక్షరం/కేసముద్రం,అక్టోబర్ 10:** కేసముద్రం మండలంలోనికల్వల గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ బతుకమ్మ విజేతలకు గురువారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ లు బహుమతులు అందజేశారు. సిపిఎం కల్వల గ్రామ శాఖ కార్యదర్శి తాడబోయిన లింగమ్మ అధ్యక్షతన నిర్వహించిన బతుకమ్మ దసరా ఉత్సవాలలో భాగంగా ఎంగిలిపూల బతుకమ్మ, సద్దుల బతుకమ్మ రోజు విజేతలకు బహుమతి ప్రధానోత్సవానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ పాల్గొనగా ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మాట్లాడుతూ మంచి వాతావరణంలో గ్రామంలో ఆడపడుచులను ప్రోత్సహించే కార్యక్రమం నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ గ్రామంలో మంచి వాతావరణం నెలకొందని గ్రామంలో అందరూ ఒకచోట చేరి సంతోషంగా నిర్వహించుకునే పండుగ బతుకమ్మ పండుగ మాత్రమేనన్నారు. కాగా మండలంలోని అన్ని గ్రామాల లో మహిళలు ఆనందోత్సవాలతో స్నేహితులు బంధువులు కలుసుకొని సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు లింగాల పిచ్చయ్య, సిపిఎం నాయకులు సుంకరి వెంకన్న, పోతరబోయిన ఉప్పలయ్య, కొడకండ్ల సత్తి రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు కొంతం శ్రీనివాస్, గంట రామ్మోహన్ రెడ్డి, నాయకులు గంట బాలకృష్ణ రెడ్డి, పెదగాని రవి, ఓరుగంటి శ్రీనివాస్, గొట్టం యాకాంతం తదితరులు పాల్గొనగా, పెరుమాండ్ల ఎల్లా గౌడ్, మాందాటి వెంకట్ రెడ్డి, కూన శ్రీను లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

## బతుకమ్మకు బహుమతి విజేతలకు బహుమతులుగా చీరల అందజేత

**- నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్ద వంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి**



**తొలి అక్షరం/పెద్దవంగర, అక్టోబర్ 10:** ఆడపడుచులకు ఎంతో ప్రాముఖ్యమైన పండుగ బతుకమ్మ పండుగ అని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్ద వంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అన్నారు. గురువారం పెద్ద వంగర మండలంలో వడ్డేకోత్తపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా అట పాటలతో ఎక్కువ రంగులతో కూడిన పూలను పేర్చి అతిపెద్ద బతుకమ్మ పేర్చి సంస్కృతి సాంప్రదాయాలకు అతీతంగా నిలిచిన మొగ్రిగాడుదుల సుకన్య మొదటి బహుమతి 1200 రూపాయల విలువ గల పట్టుచీరను ,రెండవ బహుమతిగా పల్లె కేతమ్మకు 700 విలువగల చీర, తృతీయ బహుమతిగా స్వర్గం సమ్మక్కకు 500 విలువగల ఫాన్సీ చీరను అందించారు. అనంతరం ఆడపడుచులు వాయినాలతో ఇచ్చిపుచ్చుకొని భక్తిశ్రద్ధలతో సంతోషాలను వ్యక్తం చేస్తూ బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ కందుల బుచ్చన్న , ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గుల్లపల్లి సదానందం , మాజీ వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, ఎర్రగొర్ల రమేష్, కూరపాటి చంద్రశేఖర్, ఎస్ కే సైదులు, దంతాలపల్లి అశోక్, చేత పరశురామ్ , తురక ముత్తయ్య, గ్రామ మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార రంగంలో “రత్నం” లాంటి దిగ్గజం “రతన్ టాటా”

**- రతన్ టాటాకు ఘన నివాలి..- మళ్ళీ జన్మంటూ ఉంటే భారత్ లోనే పుట్టాలి..- అంబేద్కర్ ఫెలో షిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు..**






**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 10:**టాటా అంటే అదో బ్రాండ్,అతని పేరులోనే “టాటా”వ్యాపారం కంపెనీలను నెలకొల్పి లక్షలాది మంది ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత రతన్ టాటా కు దక్కినది అనడంలో అతిశయోక్తి లేదు,వ్యాపార రంగంలో రత్నం లాంటి దిగ్గజం,రతన్ టాటా మరణం భారత వ్యాపార రంగంనకు తీరని లోటని,టాటా మరణ వార్త పై అంబేద్కర్ ఫెలో షిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు, టాటా కు ఘన నివాళి అర్పిస్తూతొలి అక్షరం ప్రతినిధితో టాటా దేశభక్తిని స్మరించుకుంటూ...రతన్ టాటా ఒక నొక సందర్భంలో కేంద్ర మంత్రి పాకిస్తాన్ మంత్రితో ఫోన్ లో మాట్లాడ మని అనగా “మీరు సిగ్గులేని వారు కావచ్చు,నేను కాదు” అనే మాటలు అతని మాటలు దేశ భక్తిపై ఉన్న ప్రేమ గౌరవం చాటుకున్నాయి.26/11 ముంబై దాడులకు కొన్నినెలల తరువాత భారత్,విదేశాల్లో ఉన్న తమ హోటళ్ళన్నీ రీమోడలింగ్ చేయడం కోసం అతి పెద్దవైన టెండర్లను టాటా కంపెనీ ఆహ్వానించింది. కొన్ని పాకిస్తానీ కంపెనీలు కూడా టెండర్లు వేసాయి.ఆ కాంట్రాక్టు తాము దక్కించుకునేందుకు చేసుకునే ప్రయత్నాల్లో భాగంగా,ఇద్దరు పాకిస్తానీ పారిశ్రామికవేత్తలు ఎలాంటి అపాయింట్ మెంటూ లేకుండా రతన్ టాటాను కలిసేందుకు బొంబాయిలో ఉన్న బొంబాయి హౌస్ (టాటా హెడ్ ఆఫీస్) కు వచ్చారు.అక్కడి ఆఫీసులో,వారిద్దరూ రతన్ టాటాను కలవడం కోసం చాలా సేపు నిరీక్షించారు. అలా వారు కొన్నిగంటల పాటు నిరీక్షించిన తరువాత సిబ్బంది వచ్చి,సార్ చాలా బిజీగా ఉన్నారు, అపాయింట్ మెంట్ లేనివారినెవరినీ కలవలేరు అని చెప్పి వెళ్ళిపోయారు.దాంతో నిరాశ చెందిన వారిద్దరూ హస్తినకు వెళ్ళి, పాకిస్తాన్ హైకమీషన్ ద్వారా అప్పటి ఒక మంత్రినికలిసి విషయం వివరించారు.ఆ వెంటనే ఆ మంత్రి రతన్ టాటాకు ఫోన్ చేసి ఆ పాకిస్తానీలిద్దరినీ కలవాలని, వారి టెండర్లను పరిశీలించాలని ఒకింత గట్టిగా అడిగారు.అప్పుడు రతన్ టాటా “మీరు సిగ్గు లేని వారు కావచ్చు, నేను కాదు” అని చెప్పి ఫోన్ పెట్టేసారు.ఆ తరువాత పాకిస్తాన్ ప్రభుత్వం టాటా సుమోలను దిగుమతి చేసుకోవడం కోసం ఆర్డరు ఇచ్చింది.అయితే రతన్ టాటా ఒక్క సుమోను కూడా పాకిస్తాన్ కు పంపడానికి అంగీకరించలేక, ఆ ఆర్డరును తిరస్కరించారు.అదీ రతన్ టాటా యొక్క దేశభక్తి.ఆయన దేశభక్తి ముందు డబ్బూ మరియు వ్యాపారం కూడా చిన్నదే.కరోనా విపత్కర పరిస్థితుల్లో దేశానికి అండగా తన వ్యాపారంలో సగం వచ్చిన ఆదాయం ను ఖర్చు చేసిన ఘనత రతన్ టాటాకే దక్కింది.మళ్ళీ జన్మంటూ ఉంటే రతన్ టాటా భారత్ లోనే పుట్టాలి.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- ఆటపాటలతో ఆడిపాడిన మహిళలు, యువతులు, చిన్నారులు**





**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 10:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని గ్రామాల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ముఖ్య కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి పాటలతో ఆడిపాడారు. కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. అన్ని గ్రామాలలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన దాస రోజు రాము లావణ్య దంపతులు ఇంట్లో ఆడపడుచులు చేసిన బతుకమ్మ ఆకర్షణగా నిలిచింది. అనంతరం సమీప వాగు, చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు.

# వినూత్న కార్యక్రమాలు చేసిన కిసాన్ పరివార్ సంస్థ





- అధినేత భూపాల్ నాయక్ ఆదేశాల మేరకు
- కార్యక్రమంలో పాల్గొన్న సీఈవో డా.వివేక్

**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 10:** మహబూబాద్ జిల్లాలో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన భూపాల్ నాయక్ టీమ్ సభ్యులు కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో నేడు చిన్నగూడూరు మండల ఇన్చార్జి శంకర్ నాయక్ ను పరామర్శ చేయడం జరిగింది గత వారం రోజులు క్రితం శంకర్ నాయక్ మరిపెడ నుండి వరంగల్ ,వెళ్లే రహదారిపై ఇంటికి వెళ్తున్న సమయంలో ఆక్సిడెంట్ అవ్వడం జరిగింది శంకర్ నాయక్ ఎడమ చేతికి మరియు తలపై స్వల్ప దెబ్బలు తాకడం వలన చికిత్స పొంది ఇంట్లో రెస్ట్ తీసుకుంటున్న సందర్భంగా ఈరోజు వారిని పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు మెరుగైన చికిత్సకు అయ్యే ఖర్చులు మొత్తం నేనే భరిస్తానని హామీ ఇచ్చారు అనంతరం ఇటీవల మరణించిన రాష్ట్రస్థాయి నాయకుడు నూకల నరేష్ రెడ్డికి కుటుంబానికి పరామర్శవారి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబానికి అన్ని విషయాల్లో




ఎల్లవేళలా తోడుంటామని హామీ ఇచ్చారు ఏ పార్టీలో ఉన్న స్వార్థం లేకుండా కష్టపడి పనిచేసే తత్వం ఉన్న నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు అని పార్టీలను మోసం చేసే నాయకులు ఉన్న ఈ రోజుల్లో ఇలాంటి గొప్ప నాయకుడిని పార్టీలు మోసం చేశాయి అని వారు బాధపడ్డారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం కొరివిలో జరిగిన డే అండ్ నైట్ టోర్నమెంట్ కార్యక్రమంలో హాజరు అయ్యి ఒక లక్ష రూపాయల చిల్లర ఆర్థిక సహాయాన్ని టోర్నమెంట్ ఆడుతున్నటువంటి కొరివి మండల క్రీడాకారులకు అందజేశారు అనంతరం శిరోలు మండలం చిలుకయ్యలపాడు గ్రామంలో జరుగుతున్నటువంటి బతుకమ్మ సంబరాల లో పాల్గొని గ్రామాల్లో ఉన్న ఆడపడుచులందరికీ చీరలు పంచిపెట్టారు వారితోపాటు టీం ఇన్చార్జిలు, మరిపెడ మండలం ఇంచార్జ్ ఎడెల్లి వెంకన్న వెంకటేశ్వర్లు, సీరోల్ మండల ఇంచార్జ్ భానోత్ విష్ణు, డోర్నకల్ మండల ఇంచార్జ్ రామ్మూర్తి, కురవి మండల ఇంచార్జ్ శివవర్మ నాయక్, హరిబాబు, ఏడు మండలాల ఇన్చార్జిలు అందరూ పాల్గొన్నారు.



# హ్యారీ బ్రూక్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు

ముల్తాన్ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. మొదటి ఇన్నింగ్స్‌లో బ్రూక్ విధ్వంసకర ట్రిపుల్ సెంచరీతో మెరిశాడు. ముల్తాన్ వికెట్‌పై పాక్ బౌలర్లకు బ్రూక్ చుక్కలు చూపించాడు. అతడని ఆపడం ఎవరి తరం కాలేదు. 310 బంతుల్లో 28 ఫోర్లు, 3 సిక్స్‌లతో బ్రూక్ తన తొలి ట్రిపుల్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. బ్రూక్ ప్రస్తుతం 305 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నాడు. అతడితో పాటు సీనియర్ ఆటగాడు జో రూట్(262) డబుల్ సెంచరీ సాధించాడు. రూట్‌తో కలిసి హ్యారీ బ్రూక్ నాలుగో వికెట్ 454 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఇంగ్లండ్ ప్రస్తుతం తొలి ఇన్నింగ్స్‌లో 147 ఓవర్లు ముగిసే సరికి 5 వికెట్ల నష్టానికి 795 పరుగులు చేసింది. ఇంగ్లండ్ ప్రస్తుతం 239 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ దాదాపుగా డ్రా అయ్యే సూచనలు కన్పిస్తున్నాయి.

# తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), అక్టోబర్10:** సాధారణంగా దేవతలను పూలతో పూజించటం హిందూ సాంప్రదాయం. ఐతే సాక్షాత్తు పూలనే దేవతగా కొలిచి పూజించే ఆచారానికి నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగ. దసరా వస్తోందంటే చాలు ఆడపడుచులకు చేతినిండా పనే ప్రతి రోజూ పూలను సేకరించటం, వారితో బతుకమ్మని పేర్చటం, పూజించటం ఆనవాయితీ. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో అమ్మవారిని బతుకమ్మ రూపంలో కొలిచి చివరి రోజు నిమజ్జనం చేయటం సంప్రదాయంగా వస్తోంది. ఇందుకు సంబంధించి ఒక కథ ప్రాచుర్యంలో ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని రాష్ట్రకూటులు పరిపాలించే వారు. వారి వద్ద వేములవాడ చాళుక్యులు సామంతులుగా ఉండేవారు. చోళులకు, రాష్ట్రకూటులకు యుద్ధం జరిగినప్పుడు ఈ చాళుక్యులు రాష్ట్ర కూటులకు మద్దతుగా నిలిచారు. క్రీస్తు శకం 973లో ఈ చాళుక్యరాజైన తైలపాడు రాష్ట్రకూటులకు చివరి రాజుగా వ్యవహరించిన కర్కుడిని హతంచేసి కళ్యాణి చాళుక్య రాజ్యాన్ని నెలకొల్పాడు. ప్రస్తుత తెలంగాణ ప్రాంతాన్ని తైలపాడు రాజే పరిపాలించేవాడు. క్రీస్తు శకం 997లో తైలపాడు మరణించడంతో అతని కుమారుడైన సత్యాశ్రయుడు రాజపీఠాన్ని అధిష్టించాడు. అప్పటి వేములవాడ (ప్రస్తుత కరీంనగర్ జిల్లా) లో ప్రసిద్ధి చెందిన రాజరాజేశ్వర ఆలయం ఉండేది. ఆపదల్లో ఉండేవారికి రాజరాజేశ్వరి అండగా ఉంటుందని అప్పటి ప్రజలు నమ్మేవారు. ప్రజలే కాదు చోళరాజు పరాంతక సుందరచోళ కూడా రాష్ట్రకూటుల నుంచి ఆపద తలెత్తినప్పుడు రాజరాజేశ్వరికి భక్తుడిగా మారిపోయాడు. రాజరాజేశ్వరే తనను కాపాడిందని నమ్మిన పరాంతక సుందర చోళ తన కుమారుడికి రాజరాజ అని నామకరణం చేశాడు. ఆ రాజరాజ చోళనే క్రీస్తు శకం 985 నుంచి 1014 వరకు రాజ్యాన్ని పరిపాలించాడని చరిత్ర చెబుతోంది. అతని కుమారుడైన రాజేంద్రచోళ సత్యాశ్రయపై జరిపిన యుద్ధానికి సేనాధిపతిగా వ్యవహరించి విజయం సాధించాడు. ఆ విజయానికి గుర్తుగా రాజేశ్వరి ఆలయాన్ని కూల్చేసి అందులోని భారీ శివలింగాన్ని తన తండ్రికి బహుమతిగా ఇచ్చాడు. తన కొడుకు ఇచ్చిన శివలింగం కోసం క్రీస్తు శకం 1006లో ఏకంగా ఓ ఆలయ నిర్మాణాన్ని చేపట్టాడు రాజరాజ చోళ. సా.శ 1010లో నిర్మాణం పూర్తయ్యాక భారీ శివలింగాన్ని బృహదేశ్వరాలయంలో ప్రతిష్ఠించాడు. తమ రాజ్యంపై దాడి చేసి దోచుకున్న సొమ్ముతోనే బ్రిహదేశ్వరాలయ నిర్మాణాన్ని చేపట్టినట్టు కూడా తమిళ శిలాశాసనాల్లో చోళ రాజులు చెప్పారు. ఇప్పటికీ వేములవాడలోని భీమేశ్వరాలయ శివలింగానికి, బ్రిహదేశ్వరాలయంలోని శివలింగానికి మధ్య సారూప్యతను చూడచ్చు. వేములవాడ నుంచి



శివలింగాన్ని పార్వతి నుంచి వేరుచేసి తంజావూరుకు తరలించినందుకు తెలంగాణ ప్రజల మనసు కలచివేసింది. బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరుచేసినందుకు గాను, తమ దు:ఖాన్ని చోళులకు తెలియజేస్తూ మేరు పర్వతంలా పూలను పేర్చి బతుకమ్మను నిర్వహించడం మొదలుపెట్టారు తెలంగాణ వాసులు. అలా ప్రతి ఏడాది బతుకమ్మను జరపడం ఆనవాయితీగా మార్చుకున్నారు. దాదాపు 1000 సంవత్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణవాసులు జరుపుకుంటున్నారు. బతుకమ్మ పేరు కూడా బృహదమ్మ నుంచి వచ్చినదే. బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతారు. శివుడు లేని పార్వతి గురించి పాటలగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటున్నారు తెలంగాణ వాసులు. బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది. ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు "బొడ్డెమ్మ" (మట్టితో చేసే దుర్గాదేవి బొమ్మ) ను బతుకమ్మతో పాటూ చేసి నిమజ్జనం చేస్తారు.బతుకమ్మ తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు మరియు శరద్ నవరాత్రి దుర్గా పూజ పండుగలకు అనుగుణంగా ఉంటుంది.ఇది మహాలయ అమావాస్య రోజున ప్రారంభమవుతుంది.9 రోజుల ఉత్సవాలు "సద్దుల బతుకమ్మ" లేదా "పెద్ద బతుకమ్మ"తో ముగుస్తాయి. బతుకమ్మ తర్వాత బొడ్డెమ్మ, ఇది 7 రోజుల పండుగ. బొడ్డెమ్మ పండుగ



వర్ష రుతువు ముగింపును సూచిస్తుంది, అయితే బతుకమ్మ శరద్ లేదా శరత్ రుతువును సూచిస్తుంది. తెలుగులో 'బతుకమ్మ' అంటే 'మాతృ దేవత సజీవంగా వచ్చింది' అని అర్థం. బతుకమ్మ అనేది ఒక అందమైన పూల స్టాక్, వాటిలో చాలా వరకు ఔషధ విలువలతో, ఆలయ గోపురం ఆకార ంలో ఏడు కేంద్రీకృత పొరలలో వివిధ ప్రత్యేకమైన కాలానుగుణ పుష్పాలతో అమర్చబడి ఉంటుంది. బతుకమ్మను ఏర్పాటు చేయడానికి సాధారణంగా సోదరులు తమ తల్లి సోదరీమణులకు పువ్వులు తెస్తారు. చారిత్రాత్మకంగా, బతుకమ్మ అంటే "జీవిత పండుగ". ఇది దక్కన్ ప్రాంతంలో స్త్రీత్వం వేడుకను సూచిస్తుంది, ఈ సందర్భంగా తెలంగాణ మహిళలు సంప్రదాయ చీరలు, ఆభరణాలు మరియు ఇతర ఉపకరణాలతో దుస్తులు ధరిస్తారు. టీనేజ్ అమ్మాయిలు లంగా-ఓణీ, హాఫ్-చీరలు,లెహెంగా చోళీలను ఆభరణాలతో ధరిస్తారు. **బతుకమ్మ రాత్రులు:** రోజు 1: ఎంగిలి పూల బతుకమ్మ (4), రోజు 2: అటుకుల బతుకమ్మ, 3వ రోజు: ముద్ద పప్పు బతుకమ్మ,4వ రోజు: నానబియ్యం బతుకమ్మ, రోజు 5: అట్ల బతుకమ్మ,6వ రోజు: అలిగిన బతుకమ్మ లేదా (అలకా బతుకమ్మ),7వ రోజు: వేపకాయల బతుకమ్మ,8వ రోజు: వెన్నెల ము ద్దల బతుకమ్మ,9వ రోజు: సద్దుల బతుకమ్మ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక స్ఫూర్తిని సూచిస్తుం ది. బతుకమ్మ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర పండుగ రాష్ట్ర వ్యాప్తంగా గొప్ప వైభవంగా ఉత్సాహంగా జరుపుకుంటారు.సామాజిక-ఆర్థిక, రాజకీయ పరిస్థి తులు పండుగకుప్రత్యేకమైనతెలంగాణ రుచిని అందిస్తాయి.



# రిటైర్మెంట్ ప్రకటించిన రఫెల్ నాదల్

టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్ ఆటకు వీడ్కోలు పలికాడు. రెండు దశాబ్దాలకు పైగా సుదీర్ఘమైన కెరీర్ ఆడిన నాదల్ గురువారం రిటైర్మెంట్ ప్రకటించాడు. 38 ఏళ్ల ఈ స్పెయిన్ దిగ్గజం వచ్చే నెలలో జరిగే డేవిస్ కప్‌లో చివరిసారిగా బరిలోకి దిగి ఆటకు గుడ్‌బై చెప్పనున్నాడు. రఫెల్ నాదల్ 22 గ్రాండ్ స్లామ్ టైటిళ్లు సాధించాడు. సోషల్ మీడియాలో వీడియోను పోస్ట్ చేసి రఫెల్ నాదల్ ఈ సంచలన నిర్ణయాన్ని ప్రకటించాడు. "మీతో ఓ విషయాన్ని పంచుకోవడానికి వచ్చాను. ప్రొఫెషనల్ టెన్నిస్ నుంచి రిటైర్ అవుతున్నాను. గత కొన్నాళ్లు.. ముఖ్యంగా గత రెండేళ్లు కష్టతరంగా సాగాయి. నేను పరిమితులు లేకుండా ఆడానని నేను అనుకోవట్లేదు" అని రఫెల్ నాదల్ భావోద్వేగంతో పేర్కొన్నాడు. గత కొంతకాలంగా గాయాలతో సతమతమవుతున్న నాదల్ ఈ ఏడాది నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో మూడింట పాల్గొనలేదు. చివరగా ప్యారిస్ ఒలింపిక్స్‌లో బరిలోకి దిగిన నాదల్ నిరాశపరిచాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో సెర్బియా స్టార్ జొకోవిచ్ చేతిలో ఓడి ఇంటిబాట పట్టాడు. కాగా, ఓవరాల్‌గా రఫెల్ నాదల్ 22 గ్రాండ్ స్లామ్స్ టైటిళ్లు సాధించాడు. 14 సార్లు ఫ్రెంచ్ ఓపెన్, రెండు సార్లు వింబుల్డన్, నాలుగు సార్లు యూఎస్ ఓపెన్, రెండు సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్‌లలో ఛాంపియన్‌గా నిలిచాడు. అంతేగాక రఫెల్ నాదల్ 2008 ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించాడు. స్పెయిన్ తరఫున అనేక డేవిస్ కప్ విజయాలు, 90 ఏటీపీ టైటిళ్లు గెలిచాడు. బిగ్ త్రీలో..రోజర్ ఫెదరర్, నొవాక్ జకోవిచ్‌లపై నాదల్ అద్భుత పోరాటంతో అపూర్వ విజయాలు సాధించాడు.



# వీడ్కోలు మిత్రమా..!

## రతన్ టాటా మాజీ ప్రేయసీ, బాలీవుడ్ నటీ సిమి గరేవాల్





దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ రతన్ టాటా మరణం యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. రతన్ టాటా మృతిపట్ల సినీ, రాజకీయ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రతన్ టాటా మరణం పట్ల ఆయన మాజీ ప్రేయసి, బాలీవుడ్ నటి సిమి గరెవాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మీరు ఇక లేరని అంటున్నారు. ఆ లోటు భరించడం చాలా కష్టం.. వీడ్కోలు మిత్రమా' అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటి అయిన సిమి గరెవాల్ గతంలో రతన్ టాటాతో ప్రేమలో పడ్డారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. రతన్ టాటాతో సన్నిహితంగా మెలిగినట్లు తెలిపారు. ఆ తర్వాత విడిపోయామని, అప్పటి నుంచి మంచి స్నేహితులుగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగు సార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో..చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించలేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిందని తెలిపారు.

## ఓటీటీ ప్లాట్‌ఫాంపైకి

# వెట్టైయాన్



తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ నటించిన చిత్రం వెట్టైయాన్. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన ఈ మూవీ నేడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. వెట్టైయాన్ మిక్స్‌డ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా ఇప్పుడిక డిజిటల్ ప్లాట్‌ఫాంకు సంబంధించిన వార్త బయటకు వచ్చింది. వెట్టైయాన్ పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రీమియర్ కానుంది. అమెజాన్ ప్రైమ్ భారీ మొత్తానికి ఓటీటీ స్ట్రీమింగ్ రైట్స్ దక్కించుకున్నట్టు సమాచారం. అయితే ప్రీమియర్ తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీలో దుషారా విజయన్, రితికా సింగ్ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. ఫహద్ ఫాసిల్, మంజు వారియర్, రానా దగ్గుబాటి, రావు రమేశ్, రోహిణి మొల్లేటి కీలక పాత్రలు పోషించారు.లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ తెరకెక్కించారు. ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ దేశంలో ఆడపిల్లలకు భద్రత లేదు.. కానీ పోరంబోకులకు బాగా భద్రత ఉందంటూ బాధితురాలికి న్యాయం కావాలని డిమాండ్ చేస్తున్న సన్నివేశాలతో షురూ అయిన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.



## స్మోకింగ్ చేస్తూ కెమెరాకు

# చిక్కిన విష్ణుప్రియ

బిగబాస్ తెలుగు సీజన్ 8 అనుకున్న విధంగానే రోజుకో మలుపు తిరుగుతూ ఉంది. సెప్టెంబర్ 1న మొదలైన ఈ రియాలిటీ షోకు వచ్చిన 14 మందిలో ఆరుగురు ఎలిమినేట్ అయి ఇంటికి వెళ్లిపోయారు. ఆపై అంతకుముందు సీజన్‌లలో పాల్గొన్న వారు 8 మంది కొత్తగా వైల్డ్ కార్డ్ ద్వారా ఎంట్రీ ఇవ్వడంతో హౌజ్ ఇప్పుడు కంటెస్టెంట్స్‌తో కలకలలాడుతుంది. వాళ్లు రాగానే ఎలిమినేషన్ జరగడం రెండు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడం కూడా జరిగిపోయి మళ్లీ అంతా నార్మల్ గేమ్‌కు వచ్చారు. అయితే ముఖ్యంగా ఈ సమయంలోనే హౌజ్‌లోని మెంబర్స్ నడవడికను బిగ్‌బాస్ యావత్ రాష్ట్ర ప్రజల ముందు ఉంచుతోంది. ఇక కంటెస్టెంట్స్ తమ ఓపికను,అలవాట్లను కంట్రోల్ చేసుకోలేక తమ వాస్తవ ప్రవర్తనతో అడ్డంగా బుక్ అవుతున్నారు. రెండు వారాల క్రితం ఇద్దరు మేల్, ఫిమేల్ కంటెస్టెంట్స్ మధ్య ఏదో జరుగుతుందంటూ సోషల్ మీడియాలో రచ్చ కాగా తాజాగా విష్ణుప్రియ ఆ లిస్టులో చేరింది. ప్రస్తుతం ఈ సీజన్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్, ప్రజల్లో గుర్తింపు ఉన్న యాంకర్ విష్ణుప్రియ పొగ తాగుతూ కెమెరాలకు చిక్కింది. ఇటీవల హౌజ్‌లోకి వచ్చిన అనంతరం ఓ ఎపిసోడ్‌లో నిఖిల్ మణికంఠను అమాంతం ఎత్తుకెళ్లి స్విమ్మింగ్ పూల్ పడేస్తున్న సమయంలో బ్యాగ్రౌండ్‌లో ఉన్న స్మోకింగ్ జోన్‌లో విష్ణుప్రియ సిగరెట్ తాగుతూ కనిపించింది. అయితే, అక్కడున్నది సీత అని కొందరు డౌట్ పడినప్పటికీ ఆరోజు ఎపిసోడ్‌లో విష్ణుప్రియ ధరించిన బ్లాక్ అండ్ వైట్ బుల్లి గౌను బట్టి అక్కడున్నది విష్ణు ప్రియనే అని నిర్ధారణ చేస్తున్నారు.

# వార్-2కి తారక్ రెడీ




తారక్ లేటెస్ట్ ఫిల్మ్ 'దేవర' హిట్టవ్వడంతో ఆయన మరింత జోష్‌లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్‌తో పాటు యశ్ రాజ్ ఫిల్మ్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ లోని వార్ 2 సినిమాలో పనిచేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీయార్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో తారక్ –హృతిక్ రోషన్‌కు మధ్యలో భారీ యాక్షన్ ప్యాక్‌డ్ సీక్వెన్సెస్ ప్లాన్ చేస్తున్నారట ఫిల్మ్ మేకర్స్. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధించిన ఓ అప్డేట్ బయటకొచ్చింది.. ఇంతకీ అదేంటంటే..వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే సినిమా మేజర్ పోర్షన్ షూటింగ్ పూర్తయింది. ఎన్టీయార్, హృతిక్ రోషన్ మధ్య జరగనున్న యాక్షన్ ప్యాక్‌డ్ క్లైమాక్స్ ఒక్కటి ఇంకా బాకీ ఉంది. దీంతో వచ్చే ఏడాది నవంబర్‌లో ఈ పార్ట్‌ని చిత్రీకరించడానికి సినీ యూనిట్ సిద్ధమైంది. ప్రత్యేకమైన డైట్‌ని పాటిస్తూ ఇద్దరు హీరోలు కండలు తిరిగిన శరీరాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వీరిద్దరి మధ్య 'హ్యాండ్ టూ హ్యాండ్' ఫైట్ సీక్వెన్సెస్ కూడా ఉండనున్నాయట. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ అవతారమెత్తిన తారక్‌కి ఇది బాలీవుడ్ డెబ్యూ కావడం విశేషం. అసాధారణమైన యాక్టింగ్, పవర్ ఫుల్ డైలాగ్ డిక్షన్, స్టైలిష్ డ్యాన్సులతో సకలవల్లభుడిగా తెలుగు ప్రేక్షకులకు మాత్రమే పరిమితమైన తారక్ ని బాలీవుడ్ తొలిసారి విట్ నెస్ చేయబోతుంది. డైరెక్టర్ ఆయాన్ ముఖర్జీ ఎన్టీయార్‌ని ఎలా ఉపయోగించుకొన్నాడని సర్వత్రా ఆసక్తి నెలకొంది. వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా దర్శక నిర్మాత ఆదిత్యా చోప్రా ఇప్పటికే ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్ సినిమాలని ఇన్‌క్లూడ్ చేశాడు. ఫ్యూచర్‌లో టైగర్ 3, ఆల్ఫా, పఠాన్ 2, టైగర్ వర్సెస్ పఠాన్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నాడు.

## జనవరిలో సెట్స్‌పైకి

# మహేశ్‌బాబు సినిమా

మహేశ్‌బాబు కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. ఎస్‌–ఎస్‌ఎంబి29 ఇది ప్రచారంలో ఉంది. భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమా గురించే సినీ ప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చిత్ర రచయిత విజయేంద్ర ప్రసాద్ తాజాగా ఎస్‌ఎస్‌ఎంబి29 షూటింగ్ గురించి మాట్లాడారు. 'మాస్టర్ క్లాస్ బై మిస్టర్ విజయేంద్ర ప్రసాద్' అనే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. జనవరి నుంచి మహేశ్ –రాజమౌళి మూవీ షూట్ ప్రారంభం కానుందని చెప్పారు. ఈ కథ రాయడానికి దాదాపు రెండేళ్లు టైమ్ పట్టిందన్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై సినీ ప్రియులు, ముఖ్యంగా మహేశ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించ నున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటి వరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని రచయిత విజయేందప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మహేశ్ బాబు విభిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్ ఫిక్స్ అవకాశం ఉందని ప్రచారం.



# 'ఓం శాంతి ఓం' విడుదలైనప్పుడు నెగిటివ్ రివ్యూలు

## - ఆనాటి అనుభవాలను పంచుకున్న దీపికా పడుకొణె

బాలీవుడ్‌లో నా తొలి చిత్రం 'ఓం శాంతి ఓం' విడుదలైనప్పుడు, కొన్ని నెగిటివ్ రివ్యూలు వచ్చాయి. అందులో ఒక రివ్యూ నన్నెంతో బాధించింది. నా పని నేను పూర్తిస్థాయిలో చేసేలా చేసింది. నా యాస, మాట తీరు, ప్రతిభ, సామర్థ్యాల గురించి అందులో చర్చించారు. ఆవిధంగా నన్ను నేను మార్చుకున్నానని బాలీవుడ్ నటి దీపికా పదుకొణె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇందులో తన కెరీర్ గురించి మాట్లాడారు. కెరీర్ ఆరంభంలోనే తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని చెప్పారు. ముఖ్యంగా తన తొలి సినిమా 'ఓం శాంతి ఓం' రిలీజ్ అయ్యాక.. అందులో తన మాట తీరు చూసి చాలామంది తీవ్ర విమర్శలు చేశారని చెప్పారు. ఆ సినిమాకు వచ్చిన రివ్యూలు చదివి.. తనని తాను ఎంతో మార్చుకున్నానని తెలిపారు.' నెగిటివ్ రివ్యూలు కూడా ఒక్కోసారి మనకు మంచే చేస్తాయి. దానిని మనం తీసుకునే విధానంలో ఉంటుంది' అని ఆమె చెప్పారు. షారుక్ ఖాన్ కథానాయకుడిగా నటించిన 'ఓం శాంతి ఓం'లో దీపిక పాత్రకు వేరే నటి డబ్బింగ్ చెప్పింది. దీపిక లుక్స్‌తో ఆ వాయిస్‌కు ఏమాత్రం పొంతన కుదరలేదని అప్పట్లో పలువురు విశ్లేషకులు పేర్కొన్నారు. 'ఐశ్వర్య' అనే కన్నడ చిత్రంతో నటిగా తెరంగేట్రం చేసిన దీపికా పదుకొణె.. 'ఓం శాంతి ఓం'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. అనంతరం ఆమె బాలీవుడ్‌లోనే సెటిల్ అయ్యారు. అగ్ర, యువ హీరోల చిత్రాల్లో యాక్ట్ చేసి స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నారు. బాలీవుడ్ నటుడు రణ్‌వీర్‌సింగ్‌ను వివాహం చేసుకున్న ఆమె.. ఇటీవల పాపకు జన్మనిచ్చారు. ఆమె నటించిన 'సింగమ్ అగైన్' విడుదలకు సిద్ధంగా ఉంది. రోహిత్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో దీపిక పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 1న ఇది విడుదల కానుంది.




## ప్రభాస్ సినిమాలో విలన్‌గా

# గోపీచంద్ కన్‌ఫర్మ్!

కథానాయకులు ప్రభాస్, గోపీచంద్‌ల స్నేహబంధం గురించి అందరికి తెలిసిందే. ముఖ్యంగా గోపీచంద్‌కు, ఆయన కెరీర్‌కు ప్రభాస్ ఎప్పుడు తన వంతు సహకారం అందిస్తుంటాడు. ప్రస్తుతం గోపీచంద్ విశ్వం అనే సినిమాలో నటించాడు. కావ్యథాపర్ హీరోయిన్‌గా శ్రీనువైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం రేపు ప్రేక్షకుల ముందుకు రానుంది. పీపుల్స్‌మీడియా ఫ్యాకర్టీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు.కాగా ఈ చిత్రం ప్రమోషన్స్‌లో పాల్గొన్న గోపీచంద్‌కు.. 'మళ్లీ మీరు విలన్‌గా నటించే అవకాశం వుందా?' అని అడిగితే.. హీరోగా చాలా కంఫర్ట్‌గా వున్నానని ఇప్పట్లో అలాంటి వుద్దేశం లేదని చెప్పాడు, అయితే 'ఒకవేళ మీ స్నేహితుడు ప్రభాస్ సినిమాలో పవర్‌ఫుల్ విలన్ పాత్ర వస్తే చేస్తారా' అన్నప్పుడు మాత్రం తప్పకుండా చేస్తాను. అలాంటి కథ కోసం మేమిద్దరం ఎదురుచూస్తున్నాం అని సమాధానమిచ్చాడు గోపీచంద్. కాగా ప్రస్తుతం ప్రభాస్ రాజాసాబ్‌తో పాటు హను రాఘవపూడి చిత్రంలో ఫౌజీ అనే వర్కింగ్ టైటల్‌తో రూపొందుతున్న ఓ చిత్రంలో నటిస్తున్నాడు. ఇటీవల ఈ చిత్రం ఓ షెడ్యూల్‌ను కూడా పూర్తిచేసుకుంది.ఈ చిత్రంలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడిగా కనిపిస్తాడు. అయితే ఈ చిత్రంలో ఓ నెగెటివ్ రోల్‌కు గోపీచంద్‌ను అనుకున్నాడట దర్శకుడు. ఇటీవల గోపీచంద్‌కు హను రాఘవపూడి ఆ కథను కూడా నెరేషన్ ఇచ్చేశాడట.